క్లుప్తంగా

విద్యుత్ మీటర్లు ఇవ్వాలి



నెహ్రూసెంటర్: మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 22, 23 వార్డుల్లో నూతన విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి, ఇంటి యజమానులకు విద్యుత్ మీటర్లు ఇవ్వాలని సీపీఐ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ బి.అజయ్‌సారథి రెడ్డి అన్నారు. విద్యుత్‌శాఖ డీఈ విజయ్‌కుమార్‌కు శనివారం వినతిపత్రాన్ని అందించారు. కార్యక్రమంలో పెరుగు కుమార్, పాండురంగాచారి, వెంకన్న, రవి, శ్రావణ్ పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి



గూడూరు: వార్షిక పరీక్షలు సమీపిస్తున్న దృష్ట్యా విద్యార్థులు ఇష్టపడి చదువుతూ ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా ఏరియా ఆస్పత్రి సైక్రియాటిస్టు, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రాధిక, డాక్టర్ రవీందర్ అన్నారు. మండల కేంద్రంలోని బాలుర హైస్కూల్‌లో శనివారం కలెక్టర్ ఆదేశాల మేరకు పదో తరగతి విద్యార్థులకు పరీక్షలు రాయడానికి సిద్ధం కావాల్సిన తీరుపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండల నోడల్ అధికారి చీర భిక్షపతి, ఏఎంఓ ఆజాద్ చంద్రశేఖర్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

చెక్కు అందజేత

దోర్నకల్: రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన వ్యక్తికి మంజూరైన ఇన్సూరెన్స్ చెక్కును శనివారం మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ బాధిత కుటుంబానికి అందించాడు. మండలంలోని హూన్యాతండాకు చెందిన భూక్యా సురేష్ కొన్ని నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడు బీఆర్‌ఎస్ సభ్యత్వం కలిగి ఉండటంతో రూ.2 లక్షల చెక్కును మృతుడి భార్య నిరోషకు అందించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుగులోత్ దేవీశంకర్‌నాయక్, నాయకులు శ్రీను, అర్జున్‌నాయక్ పాల్గొన్నారు.

కుల సంఘాలతో చర్చలు జరపాలి

మహబూబాబాద్ అర్బన్: బీసీ కులగణన తీర్మానాన్ని అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదించడం సంతోషకరమని ముదిరాజ్ ఎంప్లాయీస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని సంఘం కార్యాలయంలో శనివారం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా దేవేందర్ మాట్లాడుతూ.. కులగణనకు న్యాయపరమైన చిక్కులు రాకుండా అన్ని కుల సంఘాలతో చర్చలు జరిపి, చట్టం చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు వెంకటేశ్వర్లు, చిరంజీవి, అశోక్, మహేష్, శ్రీనాథ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

అనాథ బిడ్డలకు అండగా నిలవాలి



తొర్రూరు: అనాథ పిల్లలకు అండగా నిలవాలని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి తెలిపారు. బాలవికాస ఆధ్వర్యంలో శనివారం డివిజన్ కేంద్రంలోని లయన్స్ క్లబ్ భవనంలో అనాథ పిల్లల జన్మదిన వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఝాన్సీరెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో బాలవికాస ప్రోగ్రాం మేనేజర్ లతా ప్రతాప్, ప్రతినిధులు వై.రమ, మద్దెల రమ, శైలజ, శోభ, సరిత, రమేష్ పాల్గొన్నారు.

ఘనంగా స్వయంపాలన దినోత్సవం



మహబూబాబాద్ అర్బన్: ప్రభుత్వ బాలికల పాఠశాలలో స్వయంపాలన వేడుకలు..



గూడూరు బాలికల హైస్కూల్‌లో..

జిల్లా వ్యాప్తంగా పలు ప్రభుత్వ పాఠశాలల్లో స్వయం పరిపాలన దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు. - సాక్షి నెట్‌వర్క్



పెద్దవంగర: ఉన్నత పాఠశాలలో స్వయంపాలనలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు



కేసముద్రం: తాళ్లపూసపల్లి జెడ్పీహైస్కూల్‌లో..



నెల్లికుదురు: ఆలేరులో..

విద్యార్థులకు సైన్స్ టాలెంట్ టెస్ట్

గూడూరు: జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ హైస్కూల్‌లో శనివారం సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ పోటీల్లో మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాల విద్యార్థిని జి.రజిత మొదటి బహుమతి, బాలుర హైస్కూల్‌కు చెందిన దేవేందర్ ద్వితీయ బహుమతి సాధించి జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో జీవశాస్త్ర ఉపాధ్యాయులు శ్రీహరిశంకర్, సునీత, శీధర్, సదాశివ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

కేసముద్రం: జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో మండలస్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ మేరకు కల్వల జెడ్పీ హైస్కూల్‌కి చెందిన 9వ తరగతి విద్యార్థిని కడారి తేజస్విని ప్రథమ స్థానంలో నిలిచినట్లు పాఠశాల హెచ్‌ఎం బండారు నరేందర్ తెలిపారు. ఈనెల 20వ తేదీన జరగనున్న జిల్లాస్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో విద్యార్థిని పాల్గొననున్నట్లు ఆయన తెలిపారు.



గూడూరు: విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

బయ్యారం: మండలంలోని పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులకు సైన్స్‌పై బయ్యారం బాలుర ఉన్నత పాఠశాలలో టెస్ట్‌ను నిర్వహించి ప్రతిభ కనపర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, గాయత్రి, ధనమ్మ, కవితారాణి, ధావు, ప్రకాష్‌రెడ్డి, రవీందర్ పాల్గొన్నారు.

'అటవీ ఉద్యోగులకు పీఆర్సీలో అన్యాయం'

మహబూబాబాద్ రూరల్: అటవీశాఖ ఉద్యోగుల సేవలు గుర్తించి రాబోయే పీఆర్సీలో న్యాయం చేయాలని అటవీ శాఖ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు సాంబు అన్నారు. జిల్లా కేంద్రంలోని అటవీ శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అటవీ పరిరక్షణలో అహర్నిశలు పనిచేస్తున్న అటవీ శాఖ ఉద్యోగుల శ్రమను గుర్తించి రాబోయే పీఆర్సీలో సముచిత స్థానం కల్పించాలన్నారు. ఇతర యూనిఫాం శాఖలతో సమాన వేతనం కల్పించాలని కోరారు. గత పీఆర్సీలో అటవీ శాఖ ఉద్యోగులకు సరైన వేతనం ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశాడు. విధి నిర్వహణలో గాయపడిన, మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు ఇచ్చే ఫండ్‌ను పెంచాలన్నారు. ఈ విషయంలో త్వరలో మంత్రులను, ఉన్నత అధికారులను కలిసి విజ్ఞప్తులను అందజేస్తామని పేర్కొన్నాడు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు విష్ణు, సెక్రటరీ విక్రమ్‌కుమార్, ఆర్గనైజర్ సెక్రటరీ రమేష్, జాయింట్ సెక్రటరీ కవిత, ట్రెజరర్ సత్యం, తదితరులు పాల్గొన్నారు.

ఎర్రకుంటను సాగు జలాలతో నింపాలి



తండధర్మారంలో ఎండిపోయిన ఎర్రకుంట చెరువు

మరిపెడ రూరల్: మండలంలోని తండధర్మారం గ్రామ రెవెన్యూ పరిధిలోని నీరు లేక ఎండిపోయిన ఎర్రకుంట చెరువును సాగుజలాలతో నింపాలని చెరువు ఆయకట్టు గిరిజన రైతులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. ఈసందర్భంగా శనివారం బాధిత గిరిజన రైతులు మాట్లాడుతూ.. ఎర్రకుంట చెరువు ఆయకట్టు కింద సుమారు 50 ఎకరాల సన్నకారు రైతులు ఉన్నట్లు తెలిపారు. దీంతో యాసంగి పంట చెరువుపై ఆధారపడి సాగు చేసినట్లు పేర్కొన్నారు. కానీ ఇటీవల చెరువులో చుక్కనీరు లేకుండా పూర్తిగా ఎండిపోయిందని, దీంతో వ్యవసాయ బావుల్లో భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటుకొని పోయాయన్నారు. వ్యవసాయానికి సాగు నీరు అందని దుస్థితి నెలకొందన్నారు. స్థానిక ఎమ్మెల్యే స్పందించి ఎర్రకుంట చెరువుకు ఎస్సారెస్పీ సాగు జలాలు అందించి రైతాంగాన్ని ఆదుకోవాలని బాధిత గిరిజన రైతులు కోరుతున్నారు.

సమావేశానికి అధికసంఖ్యలో హాజరుకావాలి



మాట్లాడుతున్న మహేందర్

నెహ్రూసెంటర్: ఈనెల 20వ తేదీన ఎంఆర్‌పీఎస్ మహబూబాబాద్ పార్లమెంట్ స్థాయి సమావేశం జరుగుతుందని, ఈ సమావేశానికి ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణమాదిగ హాజరవుతున్నారని ఎంఆర్‌పీఎస్ జిల్లా ఇన్‌చార్జ్ బిర్రు మహేందర్ మాదిగ అన్నారు. జిల్లా కేంద్రంలో సంఘ సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ జరగనున్న నేపథ్యంలో ఎంఆర్‌పీఎస్ పోరాటం ఫలిస్తుందన్నారు. మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలోని ఎంఆర్‌పీఎస్, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు సమావేశానికి అధిక సంఖ్యలో హాజరుకావాలన్నారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు అనిల్‌కుమార్, ఎల్లయ్య, ఇరుగు రవి, శంకర్, అంజిబాబు, నవీన్, వెంకటేశ్వర్, రాంబాబు, ప్రవీణ్ పాల్గొన్నారు.

యూత్ సేవలు అభినందనీయం

దంతాలపల్లి: న్యూ భారత్ యూత్ సేవలు అభినందనీయం అని ఎంపీడీఓ వివేక్రం అన్నారు. మండలంలోని కుమ్మరికుంట్ల గ్రామానికి చెందిన యూత్ సభ్యులు శనివారం గ్రామ పంచాయతీ కార్యాలయానికి ఎంపీడీఓ సమక్షంలో రూ.70వేల విలువ గల బాడీ ఫ్రీజర్‌ను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ వెంకన్న, ఎంపీఓ అఫ్సర్‌పాషా, సీనియర్ అసిస్టెంట్ వెంకట్రాం నర్సయ్య, కార్యదర్శి సృజన, యూత్ అధ్యక్షుడు సత్యనారాయణ, గౌరవ అధ్యక్షుడు రాములు, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు సన్మానం

దోర్నకల్: డోర్నకల్ తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన కె.కృష్ణవేణిని శనివారం సన్మానించారు. మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న, వైస్ చైర్మన్ కోటిలింగం, వార్డు కౌన్సిలర్ సురేందర్‌జైన్, కాంగ్రెస్ నాయకులు మాదా శ్రీనివాస్, శీలం శ్రీనివాస్, సుశీల్‌కుమార్‌జైన్, హరికృష్ణ, వాజీద్ పాల్గొన్నారు.

కమిషనర్ సేవలు మరువలేనివి



ప్రసన్నరాణిని సన్మానిస్తున్న రామ్మోహన్‌రెడ్డి

మహబూబాబాద్: మానుకోట మున్సిపాలిటీ అభివృద్ధికి కమిషనర్ కె.ప్రసన్నరాణి తన వంతు కృషి చేసి ఉత్తమ సేవలు అందించారని మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి కొనియాడారు. శనివారం స్థానిక మున్సిపాలిటీ కార్యాలయంలో శనివారం కమిషనర్ కటంగూరి ప్రసన్నరాణి బదిలీపై సిద్దిపేటకు మున్సిపల్ కమిషనర్‌గా వెళ్తున్న సందర్భంగా ఆత్మీయ వీడ్కోలు సన్మాన సభను నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ రమాదేవి, వైస్ చైర్మన్ ఫరీద్, కమిషనర్ రవీందర్, ఫ్లోర్‌లీడర్లు అజయ్‌సారథిరెడ్డి, జనార్దన్, టీపీఓ నవీన్, ఏఈ సురేష్, డీఎంసీ విజయ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీతోనే బీసీల అభివృద్ధి



సీఎం చిత్రపటానికి జలాభిషేకం చేస్తున్న నాయకులు

మహబూబాబాద్ రూరల్: కాంగ్రెస్ పార్టీతోనే బీసీల అభివృద్ధి జరుగుతుందని జిల్లా కాంగ్రెస్ నాయకులు శంతన్ రామరాజు అన్నారు. బీసీ కులగణన చేయాలని అసెంబ్లీ తీర్మానం చేసిన నేపథ్యంలో శంతన్ రామరాజు అధ్వర్యంలో బీసీ నాయకులు జిల్లా కేంద్రంలోని ఇందిరాగాంధీ సెంటర్‌లో శనివారం సంబురాలు చేసుకున్నారు. సీఎం చిత్రపటానికి వినూత్నంగా పవిత్ర గంగానది జలంతో జలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో బీసీ సంఘ నాయకులు బండోజు ఉపేంద్రాచారి, ఆరుద్ర వెంకటేశ్వరచారి, నారాయణ్ సింగ్, మహ్మద్ అసిఫ్, పిండ్రాల రాందాసు, రామరాజు ఉపేందర్ పటేల్, తదితరులు పాల్గొన్నారు.

బీసీ కులగణనతో మేలు

కేసముద్రం: బీసీ కుల గణనతో బీసీ కులాలకు మేలు చేకూరుతుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్‌రావు అన్నారు. బీసీ కులగణనపై అసెంబ్లీలో తీర్మానం చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ, శనివారం మండల కేంద్రంలోని జ్యోతిరావుపూలే విగ్రహానికి పార్టీ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో నాయకులు మురళీ, దయాకర్, సురేందర్ పాల్గొన్నారు.

'వ్యక్తిగత విమర్శలు సరికాదు'

బయ్యారం: బయ్యారం సొసైటీలో జరిగిన అవకతవకలపై డీసీఓ ఇచ్చిన నోటీస్ ఆధారంగా ప్రశ్నించిన తమపై చైర్మన్ మధుకర్‌రెడ్డి వ్యక్తిగతంగా విమర్శించటం సరికాదని సొసైటీ ఉపాధ్యక్షుడు సత్యనారాయణ, డైరెక్టర్ కె.శ్రీనివాస్ అన్నారు. శనివారం వారు మాట్లాడారు. సొసైటీలో నాలుగేళ్ల కాలంలో జరిగిన లావాదేవీల వివరాలను తమకు అందిస్తే అక్రమాలను రుజువు చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్లు మల్లయ్య, కేతమల్లు, యశోద పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

పంటల పరిశీలన

నర్సింహులపేట: మండలంలోని పడమటిగూడెం గ్రామంలో శనివారం వ్యవసాయ శాఖ అధికారులు వరి, వేరుశనగ పంటలను పరిశీలించారు. ఇన్‌చార్జ్ ఏఈఓ రామకృష్ణ పంటలను పరిశీలించి చీడపీడల నివారణ కోసం పలు సూచనలు ఇచ్చారు. వేరుశనగలో ఆకుగూడు కట్టు పురుగు, వరిలో గొట్టం రోగం, ఆకుముడత వచ్చే దశలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.

ఆలయంలో షెడ్డు పనులు ప్రారంభం

కురవి: మండల కేంద్రంలోని భద్రకాళీ సమేత శ్రీవీరభద్రస్వామి ఆలయంలో భక్తులకు నీడనిచ్చేందుకు గాల్వాన్ షెడ్డు నిర్మాణ పనులను శనివారం ఆలయ ఈఓ సత్యనారాయణ ప్రారంభించాడు. హైదరాబాద్‌కు చెందిన వీరభద్ర ట్రావెల్స్ యజమాని పి.మల్లయ్యగౌడ్ కుమారులు శ్రీనివాస్, వెంకటేష్, నవీన్‌లు రూ.45లక్షల వ్యయంతో గాల్వాన్ షెడ్డును ఏర్పాటు చేస్తున్నారు.

పది విద్యార్థుల వీడ్కోలు సమావేశం

దంతాలపల్లి: విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదివినప్పుడే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుతారని మహాత్మ జ్యోతిరావు పూలే పాఠశాల హెచ్‌ఎం.వెంకటరమణరెడ్డి అన్నారు. శనివారం పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం నిర్వహించారు.

మొక్కలను కాపాడాలి

పెద్దవంగర: నర్సరీల్లోని మొక్కలను కాపాడాలని ఎంపీడీఓ వేణుమాధవ్ అన్నారు. శనివారం మండలంలోని చిన్నవంగర, బావోజీ తండాలలోని నర్సరీలను ఎంపీడీఓ పరిశీలించారు.

పరీక్ష సామగ్రి పంపిణీ

కురవి: సీరోలు మండలం కొత్తూరు(సీ) గ్రామంలోని జెడ్పీ హైస్కూల్ టెన్త్ విద్యార్థులకు పరీక్ష సామగ్రిని టీయూడబ్ల్యూజే(ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు చిత్తనూరి శ్రీనివాస్ తన జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని సొంత ఖర్చులతో శనివారం బహూకరించాడు. కార్యక్రమంలో హెచ్‌ఎం ఇస్లావత్ లచ్చిరాంనాయక్, సీరోలు కార్యదర్శి మడ్డి వీరన్న, కురవి సంఘం అధ్యక్షుడు సురేష్, నాయకులు వేణు, మహేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కొమురం భీం స్మారక కేంద్రం సందర్శన

మహబూబాబాద్ అర్బన్: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా జోడేఘాట్‌లో కొమురంభీం స్మారక కేంద్రాన్ని తెలంగాణ జనసమితి మానుకోట జిల్లా అధ్యక్షుడు డోలి సత్యనారాయణ, తెలంగాణ మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ శనివారం సందర్శించారు. ఉద్యమకారులు నాగరాజు, వెంకటేష్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూలో చేరిన అంగన్‌వాడీలు

కురవి: సీరోలు మండలం కాంపల్లి సర్కిల్ పరిధిలోని అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు బీఆర్‌టీయూ నుంచి సీఐటీయులోకి శనివారం చేరారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ జిల్లా నాయకురాలు గుగులోత్‌సరోజ, సీఐటీయూ మండల కన్వీనర్ పోతుగంటి మల్లయ్య, వనజ, సుమతి, లలిత, సుభద్ర పాల్గొన్నారు.

ఇంటర్నల్ మార్కుల పరిశీలన

మహబూబాబాద్ అర్బన్: మానుకోట మున్సిపల్ పరిధిలోని అనంతారం మోడల్ స్కూల్‌లో పదో తరగతి విద్యార్థుల ఇంటర్నల్ మార్కులను శనివారం అధికారులు సిరినాయక్, భరత్‌వ్యాస్, వెంకటేశ్వర్లు శనివారం పరిశీలించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అమరావతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘన నివాళి

మరిపెడ రూరల్: మండలంలోని తానంచర్ల గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకులు, మాజీ సర్పంచ్ పాదూరి రాంచంద్రారెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. శనివారం ఆయన దశదిన కర్మకు నాయకులు హాజరై నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు రెడ్యానాయక్, పెద్ది సుదర్శన్‌రెడ్డి, బీఆర్‌ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకల నరేష్‌రెడ్డి, రామసహాయం, గుడిపూడి నవీన్, సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

విజ్ఞాన యాత్రకు రైతులు

మహబూబాబాద్ రూరల్: భారత పరిశ్రమల సమాఖ్య భాగస్వామ్యంతో హైదరాబాద్ రాజేంద్రనగర్‌లోని జయశంకర్ తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చరల్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎగ్జిబిషన్‌కు శనివారం జిల్లా వ్యాప్తంగా 50మంది రైతులు వెళ్లారు.

బీమా చెక్కు అందజేత

మహబూబాబాద్ రూరల్: కాంగ్రెస్ పార్టీ బీమా పథకం రూ.2లక్షల చెక్కును ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్ శనివారం హైదరాబాదులో బాధిత కుటుంబానికి అందజేశారు. కేసముద్రం మండలం అర్పనపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త బోదాసు మధు రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. పార్టీ సభ్యత్వం తీసుకున్న నేపథ్యంలో బీమా పథకంలో భాగంగా చెక్కును ఎమ్మెల్యే అందజేశారు.

'ఆరోపణలు చేసిన వారే అమ్ముడుపోయారు'

మహబూబాబాద్ రూరల్: ఎంపీపీ భూక్య మౌనికపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టి, విచారణ జరిపించాలని కలెక్టర్‌ను కోరిన కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీలు అదే పార్టీకి అమ్ముడుపోయారని వైస్ ఎంపీపీ ఎల్ది మల్లయ్యగౌడ్ అన్నారు. ఎంపీడీఓ కార్యాలయం వద్ద శనివారం ఆయన మాట్లాడుతూ.. అవినీతి ఆరోపణలు చేసిన వారే ఎమ్మెల్యే మురళీనాయక్ వద్దకు ఎంపీపీని తీసుకెళ్లి మాట్లాడించడం వెనక మతలబు ఏంటని ప్రశ్నించాడు.

తక్కువ ఎత్తులో తిరుగుతున్న విమానాలు.. ఆసక్తిగా తిలకిస్తున్న ప్రజలు



కేసముద్రం: తక్కువ ఎత్తులో విమానాలు తిరుగుతున్న ఆసక్తికరమైన సంఘటన కేసముద్రంవిలేజ్‌లో శనివారం చోటుచేసుకుంది. రెండురోజులుగా విమానాలు తక్కువ ఎత్తులో తిరుగుతుండడంతో, ఆ శబ్దానికి స్థానికులంతా ఇళ్ల నుంచి బయటకు వచ్చి ఆసక్తిగా తిలకిస్తున్నారు. విమానాలను ఫొటో తీసి, సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నారు.

నరేందర్‌రెడ్డికి సన్మానం

బయ్యారం: రాష్ట్ర ప్రభుత్వ అధికార ప్రతినిధిగా నియామకం అయిన వేం నరేందర్‌రెడ్డిని శనివారం హైదరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు గుగులోత్ కిషన్‌నాయక్, మండల అధ్యక్షుడు కంబాల ముసలయ్య, తదితరులు సన్మానించారు. అనంతరం ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు

మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు బీఆర్‌ఎస్ నాయకులు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. పలు చోట్ల ఆస్పత్రుల్లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. - సాక్షి నెట్‌వర్క్



మహబూబాబాద్: కేక్ కట్ చేస్తున్న నాయకులు



గూడూరులో..



మరిపెడ: పీహెచ్‌సీలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న నవీన్



దోర్నకల్‌లో కేసీఆర్ జన్మదిన వేడుకలు



తొర్రూరులో..



కురవి: మేఘ్యాతండాలో..



కేసముద్రం: ఇనుగుర్తి మండల కేంద్రంలో..



గార్లలో సంబురాలు..

మతోన్మాద విధానాలను తిప్పికొట్టాలి

మరిపెడ: బీజేపీ కార్పొరేట్ మతోన్మాద విధానాలను తిప్పికొట్టాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు. శనివారం జరిగిన సీపీఎం మండలస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వ కార్పొరేట్ విధానాలను తిప్పికొట్టి మోదీ ప్రభుత్వాన్ని గద్దెదించాలని పిలుపునిచ్చారు. గ్రామీణ భారత్‌బంద్ కార్యక్రమం విజయవంతం అయిందన్నారు. సమావేశంలో మండల కార్యదర్శి వీరన్న, నాయకులు రాజన్న, వెంకన్న పాల్గొన్నారు.

ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలి

చిన్నగూడూరు: విద్యార్థి దశ నుంచే ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని లక్ష్య సాధన కోసం నిరంతరం కృషి చేయాలని ఎస్సై ఝాన్సీ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని కేజీబీవీలో ఎస్‌ఎఫ్‌ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థినులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్సై హాజరై ప్రశ్నపత్రాలను ఆవిష్కరించారు.